AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-6 | May 2023 | Special Issue | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/2023/may_2023_spl/full_papers/may23_spl_editorial.php

# "సామల సదాశివ యాదిలో"

## "కళారత్న" డాక్టర్. సామల సదాశివ గారి జయంతి ప్రత్యేకసంచిక

(ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.)

## సంపాదకీయం

తెలుగు సాహిత్య చరిత్రలో సామల సదాశివ గారి ప్రస్థానం విశిష్టమైనది. తెలుగు, ఉర్దూ భాషల్లోని సారస్వతం, ఉత్తర దక్షణాది సంప్రదాయ సంగీతం ఒకచోట మూర్తీభవించిన తెలుగు సాహితీ మూర్తి సదాశివ గారు. బహుభాషావేత్తగా, బహుముఖీన ప్రక్రియల్లో సాహిత్యాన్ని సృష్టించిన సదాశివ వ్యక్తిత్వం ఉత్తమోత్తమమైనది. కాల్పనికవాదం నుండి అభ్యుదయం వరకు అన్ని భావాలు వారి సాహిత్యంలో కనిపిస్తాయి. తన జీవిత విశేషాలను " యాది" చేసుకొని అందించిన ముచ్చట్లు వారి జీవితానుభవాలను అందిస్తూనే నేటి తరానికి సక్రమమైన జీవనమార్గాన్ని నిర్దేశిస్తాయి. అనువాదకుడిగా ఇతర భాషా వుల సాహిత్యాన్ని తెలుగు వారికి అందిచి భాషను, సార్వత్రిక భావనలను సుసంపన్నం చేసిన మహనీయుడాయన. ఇంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన డాక్టర్.సామల సదాశివ గారి జయంతి 11 మే 2023.

ఈ సందర్భంగా వారి సాహిత్యస్మృతిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి) సిద్ధిపేట తెలుగు విభాగం వారు "ఔచిత్యం తెలుగు అంతర్జాల మాసపత్రిక" వారి సుహృద్భావం సౌజన్యంతో "**సామల సదాశివ –యాదిలో**" అనే ప్రత్యేక సంచికను వెలువరిస్తున్నాం. ఈ సంచిక నిమిత్తం సామల సదాశివ గారి సాహిత్య వ్యక్తిత్వాలను ఆవిష్కరించే వ్యాసాలను అందించిన రచయితలకు, పరిశోధక విద్యార్థులకు ధన్యవాదాలు. తెలుగు విభాగం నుండి ఈ సంచిక వెలువరించడానికి ప్రోత్సాహం అందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చలసాని ప్రసాద్ గారికి ధన్యవాదాలు. ఈ అవకాశం కలిగించిన ఔచిత్యం అంతర్జాల మాసపత్రిక సంపాదకులకు కృతజ్ఞతలు.

ఇట్లు

**ప్రత్యేకసంచిక సంపాదకమండలి**

***